## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 30,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. గ్రామాల్లోని నిరుపేద ప్రజలను ఆపదలో కాపాడుతున్నది ముఖ్యమంత్రి సహాయనిధి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హసన్, రాంచంద్రయ్య, లింగంగౌడ్, నర్సింహులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

### చేవెళ్ల ట్రాఫిక్ సిఐ ఎస్.వెంకటేశం

**చేవెళ్ళ, డిసెంబరు 30, ప్రభాతవార్త** డిసెంబర్ 31న ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ ఎస్.వెంకటేశం హెచ్చరించారు.సోమవారం చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేవెళ్ల ట్రాఫిక్ సిఐ ఎస్.వెంకటేశం మాట్లాడుతూ ప్రజలు అర్ధిరాత్రి దాటిన తరువాత అతివేగంతో ప్రయాణాలు చేయవద్దన్నారు. సురక్షితమైన ప్రయాణం కోసం హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టెసన్ పరిధిలో డ్రంక్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా చేస్తామ న్నారు. మద్యం సెవించి వాహనాలు చేయరాదన్నారు. శంకర్‌పల్లి,మోకిల, చేవెళ్ల, షాబాద్ తదితర ఏరియాలల్లో నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరూ సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యస్ధానాలను చేరుకోవాలన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమింంచిన కఠిన చ్యలు తీసుకుం టామని హెచ్చరించారు.



సంతాన నియంత్రణ కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకన్న

## కుక్కల బెడద నివారణకు చర్యలు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కుక్కల బెడద నుంచి కాపాడాలని వేడుకుంటున్న చిన్నారులు

**షాద్‌నగర్, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీకి చెందిన ఇద్దరు చిన్నారులు లక్కాకుల రమ్య, గాయత్రి, రవళి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు హాలో షాద్‌నగర్ మీడియా ద్వారా కుక్కల బెడ ద గురించి విన్నవించారు. అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే శంకర్ వెంటనే ఈ వార్తపై స్పందించి స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో మాట్లాడారు. ఈ సందర్భంగా కుక్కల బెడద నివారణకు కమిషనర్ వెంకన్న ఎమ్మెల్యేకు పలు విషయాలు వివరించారు. ఈనెల కుక్కల బెడద నివారణకు చర్యలు మున్సిపల్ కమిషనర్ వెంకన్న తీసుకుంటారని ఎమ్మె ల్యేకు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కుక్కల సంతా న నియంత్రణ కేంద్రాన్ని యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఫరూఖ్‌నగర్ శివారులోని బొబ్బిలి చెరువు సమీపంలో కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, వాటిని సంబం ధించిన వనరులను పరిశీలించారు. సంబంధిత డంప్ యార్డులో ఉన్న కుక్కల సంతాన నియంత్రణ కేంద్రంలో ప్రతి రోజు కుక్కలకు ఆపరేషన్లు చేయడానికి సౌకర్యాలు ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ తెలిపారు. అందుకు సంబంధించిన నిర్మాణాలను చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించామన్నారు. వీటి నిర్వహణ కోసం యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యుబీఐ) మార్గదర్శకాలను పాటించామన్నారు. కుక్కలకు ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఇదిలా ఉండగా చిన్నారులు రమ్య, గాయత్రి, రవళి కోరిన వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించేందుకు చేపడుతున్న ప్రత్యామ్నాయ చర్యలకు చిన్నారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూగర్భవంతెన నిర్మాణం స్థలం పరిశీలన



జాతీయ రహదారిపై నిర్మించనున్న భూగర్భవంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 30, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద వరంగల్ జాతీయ రహదారిపై నిర్మించతలపెట్టిన భూగర్భ వంతెన నిర్మాణ స్థలాన్ని సోమవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ భూగర్భ వంతెన కొరకు డీపీఆర్ పనులు పూర్తయినట్లు తెలిపారు. అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంబడి మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, పవన్ రెడ్డి, సురేశ్ నాయక్, నల్లవెల్లి రమేశ్ ముదిరాజ్, ఆర్. వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖజానా నింపుకోనేందుకు మద్యం జీవో విడుదల



ఎక్సైజ్ ఈఎస్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

**వికారాబాద్ రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నింపుకోవడం కోసమే డిసెంబర్ 31న న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం జీవోను విడుదల చేసిందని బీజేపీ ధార్మిక సెల్ ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. బిజెపి ధార్మిక సెల్ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారికి మద్యం జీవోను వ్యతిరేకిస్తూ వినతిపత్రం సమర్పించి, జిల్లాఎక్సైజ్ ఆఫీస్ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ని కాల్చివేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని తలపెట్టే జీవును తెచ్చిందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి మద్యం మత్తులో యువత రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు గురికావడం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం మరోసారి ఆలోచించి జీవోను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఫారెస్టులో కూడా మద్యం తాగుతూ యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అనంతగిరి చుట్టుపక్కల అనుమతులు లేని రిసార్ట్స్ చాలా వెలిశాయని మద్యం గంజాయి వాడకం జరుగుతుందని ఆరోపించారు. వీటి పైన ఎక్సైజ్ శాఖ , పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, పేట శంకర్, యాదగిరి, శివరాజ్, ధార్మిక సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రాఘవేందర్, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మేము ఎప్పుడొస్తే అప్పుడే ప్రజావాణి..!

- ఇబ్రహీంపట్నంలోని అధికారుల తీరు
- ఆలస్యంగా వచ్చిన ఆర్డీవో
- అందుబాటులో లేని మండలాధికారులు
- 10:40గంటలైనా ప్రారంభం కానీ వైనం



ప్రజావాణి కార్యక్రమంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న దృశ్యం

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు30, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు సమయపాలన పాటించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు అపహాస్యం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై వినతులు తీసుకోవాల్సిన అధికారులు సమయానికి రాకపోవడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలకు ఖాళీ కుర్చీలు కనబడడంతో సమస్యను ఎక్కడ చెప్పుకోవడం అర్థం దాని పరిస్థితి నెలకొంది. ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీవో కార్యాలయంలోని ఒక కింది స్థాయి ఉద్యోగి తోపాటు ముగ్గురు అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డివిజన్ స్థాయిలోని ప్రజావాణి కార్యక్రమాన్ని సమయానికి నిర్వహించి సమస్యలను సత్వర పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అర్జీదారులు కోరుతున్నారు.

**అధికారులపై అర్జీదారుల అసహనం**

ప్రజా సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం పై ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్థానికంగా సమస్యలు పరిష్కారమవుతాయని ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో నానా ఇబ్బంద లు పడుతున్నారు. డివిజన్ స్థాయి ఉన్నతాధికారి వచ్చినా..మండల ఉన్నత అధికారులు రాకపోవడం.. ఒకవేళ వారు వచ్చినా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైన ఏ అర్ధగంటకో.. గంటకో రావడం జరుగుతుంది. కాగా ఫిర్యాదుదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమయపాలన పాటించకపోవడంతో..అధికారులు ఎప్పుడు వస్తారో తెలియక ఫిర్యాదుదారులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే ఫిర్యాదులపై స్పందించి సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఫిర్యాదు దారులు కోరుతున్నారు.

**తొమ్మిది ఆర్జీలు**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం తొమ్మది అర్జీలు వచ్చాయి. కాగా గత వారం వచ్చిన 18 ఆర్జీలల్లో నాలుగు అర్జీలు పరిష్కామయ్యాయని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలు తక్షణమే పరిష్కారమయ్యేల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## వినతులను తక్షణమే పరిష్కరించాలి

### ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అధికారులకు సూచన



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చే వినతులను అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాయ సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (50) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా అధికారులు అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులకు



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

ఆదేశించారు. రెవెన్యూ శాఖ(31), పిడి హౌసింగ్(10), డిపివో(02), మున్సిపల్(02), ప్రొటెక్షన్ (02), విద్యుత్ (01),ఎండోమెంట్(02), మొత్తం 92 దరఖాస్తులు అందాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (79) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయన్నారు. అధికారులు పాల్గొన్నారు.



ధరఖాస్తులను స్వీకరించి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 30, ప్రభాతవార్త** ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జిల్లా వ్యాప్తంగ వచ్చిన ప్రజల నుంచి ఆయన ఇన్‌చార్జి డిఆర్‌ఓ శంకర్‌కుమాం ప్రజావాణి ధరఖాస్తులను స్వీకరించారు.జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 123ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు ఆయన వివరించారు. ఇన్‌చార్జి డిఆర్‌ఓ శంకర్‌కుమార్,జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో విచ్చలవిడిగా చెత్తపొట్లాలు

### ఎక్కడపడితే అక్కడ పడేస్తున్న వైనం
### ప్రశ్నిస్తే చెత్త వాహనాలు రావడం లేదని ఆరోపణ

**షాద్‌నగర్, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :** నాపేరు సుజిత్.. నేను హెటిరోలో పనిచేస్తా. ఎంఫార్మసీ చదువుకున్నా.. మాకు చెత్త వాహనాలు రావడం లేదు. అందుకే చెత్తను ఎక్కడపడితే అక్కడ విసిరేస్తున్నా అంటూ సమర్థించుకుంటూ మాట్లాడాడు ఈ చదువుకున్న వ్యక్తి. ఇతని ఇంట్లో చెత్తను తెచ్చి బయట సమాజంలో విసిరేస్తున్నాడు. బాధ్యతగా వ్యవహరించకుండా ఎక్కడపడితే అక్కడ రోజు చెత్తవేస్తున్న ఇతడిని గమనించిన స్థానికులు ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడు. పట్టణంలోని హాజీపల్లి రోడ్డులో ఓ మూలమలుపుపై రోజు ఇతగాడు ప్లాస్టిక్ కవర్లలో చెత్తను నింపుకొచ్చి ఇక్కడ పొట్లాలుగా కట్టి పడేస్తాడు. స్థానికులు ఇదేమిటని ప్రశ్నిస్తే మున్సిపాలిటీ చెత్త తీసుకెళ్లే వాహనాలు రావంటూ రుబాబు ప్రదర్శించాడు. ఎంతవరకు చదువున్నామని అడిగితే ఎం. ఫార్మసీ చేశానని, హెటిరో పరిశ్రమలో పనిచేస్తున్నానంటూ సమాధానం చెబుతున్నాడు. పదిమందికి నష్టం చేకూరేలా పర్యావరణం దెబ్బతినేలా ఇలా చెత్తను ఇతర ప్రాంతాల్లో, ఇతరుల ఇళ్ల ముందు వేయడం సిగ్గుగా లేదా అని అంటే అతను దానిని సమర్థించుకుంటూ ఆ పాపాన్ని మున్సిపాలిటీపైకి నెట్టే ప్రయత్నం చేశాడు. ఇతనే కాదు ఇక్కడికి బతుకుదెరువు కోసం వలస వచ్చి ఇక్కడ పరిశ్రమల్లో పనులు చేసుకుంటూ జీవినం సాగిస్తున్న ఇతర ప్రాంతాల వారు ఎంతో నిర్లక్ష్యంగా ఉంటారని స్థానికులు అంటున్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేసుకుంటూ వెళ్లిపోతారని, ఈ ప్రాంతంపై వారికి మమకారం ఎందుకు ఉంటుందని, సమాజంలో ఇలాంటి వారిని చూస్తే అర్థమవుతుందని, విద్య లేనివాడు వింత పశువు అనే నానుడి ఉంది కానీ ఇప్పుడు చదువుకున్న వారే వింత పశువులా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపాలిటీ సిబ్బంది ఇలాంటి వారిపై ముందు చర్యలు తీసుకోవాలని, ఆయన ఆరోపణలు పక్కన పెడితే కనీసం సమాజంలో ఒక పౌరుడిలా నిర్వహించాల్సిన ప్రథమ బాధ్యత కూడా చేపట్టడం లేదని అన్నారు. ఇలాంటి వారికి మున్సిపాలిటీ తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని, అదే చెత్తను తీసుకెళ్లి సదరు వ్యక్తి ఇంట్లో లేదా అతని కాంపౌండ్‌లో పోస్తే ఎలా ఉంటుందో అప్పుడు అర్థమవుతుందని అన్నారు.



ఖాళీ ప్రదేశాల్లో విసిరేసిన చెత్త పొట్లాలు

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

### కళామండలి జాతీయ అధ్యక్షుడు ఎన్.వై.అశోక్ మాదిగ




మాట్లాడుతున్న కళామండలి జాతీయ అధ్యక్షుడు అశోక్ మాదిగ

**షాద్‌నగర్, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అన్ని అనుబంధ సంఘాల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం షాద్‌నగర్ పట్టణంలోని సాయి గార్డెన్‌లో ఏర్పాటు చేసినట్లు ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కళామండలి జాతీయ అధ్యక్షుడు ఎన్.వై. అశోక్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా రాజీలేని పోరాటం చేసినట్లు పేర్కొన్నారు. మాదిగల పోరాటంలోని న్యాయబద్ధతను గ్రహించిన సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని తెలియజేస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజిక వర్గంలోని కొంత మంది స్వార్థపరులు కుట్రలకు తెరలేపారన్నారు. ఆ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉందని అన్నారు. ఈ కుట్రలను ఎదుర్కోవడానికి కళానేతలతో వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇన్నాళ్లు సమాజ వికాసం మోగిన డప్పులు ఈసారి జాతి విముక్తి కోసం మోగుతాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణను లోకమంతా అంగీకరిస్తుంటే ఒక్క మాల కులస్థులే అడ్డుపడుతుండడం దారుణమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ కులానికి అన్యాయం జరగదని అన్నారు. వెయ్యి గొంతులు.. లక్షల డప్పులు కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి డప్పును సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మల్లిలేటి మాదిగ, జిల్లా అధ్యక్షుడు రావుగాళ్ల బాబు మాదిగ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి బైరపోగు శివకుమార్ మాదిగ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, సీనియర్ నాయకులు శంకర్ మాదిగ, బక్కని రవి, కళామండలి నాయకులు అంబేద్కర్, జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, కళా నాయకులు మీన, జిల్లా ఉపాధ్యక్షుడు తుడం కిరణ్ మాదిగ, బచ్చులకూర స్వామి మాదిగ, భాను మాదిగ, కొందుర్గు మండల అధ్యక్షుడు ఆనంద్ మాదిగ, సీనియర్ నాయకులు గణేష్ మాదిగ, సంజీవ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, పాండు, అశోక్, బాలు, మహేందర్ నాగ భూషణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకై కట్టుదిట్టమైన బందోబస్తు

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలకు సంబందించి పోలీస్ శాఖ తరుపున కొన్ని సలహాలు, సూచనలు ఇస్తూ వాటిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. డిజే సౌండ్ బాక్స్ లకు, పెద్ద పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. రిసార్ట్, ఫామ్ హౌస్ లపై ప్రత్యేకమైన నిఘా వుంటుందని, రిసార్ట్, ఫార్మ్ హౌస్‌లలో ఎలాంటి అశ్లీల కార్యక్రమాలు జరపకూడదని స్పష్టం చేశారు. మద్యం త్రాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసినా, వాహన నియామ నిబందలను పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 31 డిసెంబర్ అర్ధరాత్రి సమయంలో నూతన సంవత్సరం వచ్చిన సందర్భంగా ఎవ్వరూ కూడా రేసింగ్‌లు, బైక్ ర్యాలీలు చేపట్టకూడదని, వాటికి ఎలాంటి అనుమతి లేదని పేర్కొన్నారు. 31 డిసెంబర్ సాయంత్రం నుండి నూతన సంవత్సరం ఉదయం సమయం వరకు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ, వాహన తనికీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా వాహనాలకు సంబందించిన పత్రాలు కల్గి ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సరం సంధార్భంగా జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా పెట్రోలింగ్, బందోబస్తులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులకు విధులు నిర్వహించే సమయంలో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అట్టి సంఘటనలను వీడియోలు చిత్రీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున్న చేస్తే వారు పోలీస్ శాఖ, ఇతర శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకొని, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు తెలిపిన నియమ నిబందనలు కచ్చితంగా పాటించాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బందులు గురిచేస్తే, అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసు శాఖ నుండి వెలువడిన సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై ప్రజా భద్రత రిత్యా చట్టపరమైన చర్యలను తీసుకోవడము జరుగుతుందని తెలిపారు. పై సూచనలు పాటించి జిల్లా ప్రజలు పోలీస్ అధికారులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. డిసెంబర్ 31 రాత్రి రోజున మద్యం మత్తులో వాహనాలపై యువకులు రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదలకు లోనై సంతోష కరమైన రోజుని విషాదకరంగా చేసుకోవద్దని, సంతోషకరంగా, సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలను వారి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలసి జరుపుకోవాలని సూచించారు. ప్రజలకు ఏమైనా శాంతిభద్రతల సమస్య ఉంటే డైల్ 100 కి కాల్ చేయాలని సూచించారు.

## అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు

**దౌల్తాబాద్,డిసెంబర్ 30,ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌నందు క్రైమ్ నెంబర్ 118/2022 యు/ఎస్ 376,506 ఐపిసీ,ఫోక్సో క్రింద నమోదు అయిన కేసులో సోమవారంరోజు నిందితుడు దాసరి గోవింద్‌కు వికారాబాద్ అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి సిహెచ్.చంద్ర కిషోర్ జీవిత ఖైదు,రూ.1,50,000/- జరిమానా విధించడం జరగిందని దౌల్తాబాద్ ఎస్సై రవి గౌడ్ తెలిపారు.1,50,000 రూపాయలు చెల్లించకపోతే 6 నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

